"నెక్స్ట్ "....అంటూనే భయపడ్డారు ఆఫీసరు గారు. భయపడుతూ, ఆనందపడుతూ, ఆందోళన పడుతూ లోనికి ప్రవేశించింది అపర్ణ భుజాల చుట్టూ చీర చెంగు లాక్కొని.

" గుడ్ మార్నింగ్ సార్ " అని తీయగా, వినయంగా విష్ చేసింది.

విష్ అందుకోకుండానే భయపడుతూ ప్రక్క చూపులు చూస్తూ వుండిపోయారు ఆఫీసరుగారు.

ఆమె సర్టిఫికేట్ దొంతిని, పట్టుకొని నిల్చునే వుండిపోయింది. పైన ఫేన్ తిరుగుతున్నా ఇద్దరికి చెమట పట్టేస్తూంది. కాకుంటే కారణాలు వేరు.



ఆ పిల్ల ఇంతకుముందు చాలా ఇంటర్వ్యూలకు హాజరయ్యింది. ఏదో మొదటి రెండు మూడు ఇంటర్వ్యూలకి కాస్త గాభరాపడిందేమో కాని, తర్వాత హాజరయిన పది పదిహేను ఇంటర్వ్యూలకి మామూలుగానే వెళ్ళి వచ్చేసింది. ఏదో మొండి తనం, నిరాశనుంచి పుట్టుకొచ్చిన తెగింపు, ఆమెనలా తయారు చేశాయి. కాని, ఈ ఇంటర్వ్యూ అలాంటిది కాదు. చాలా ముఖ్యమైనది. మొత్తం మీద స్ట్రిక్ట్, సిన్సియర్, అని పేరు పొంది, "ఉత్తరా "యణానికి గాని "దక్షిణా "యనానికి గాని లొంగని ఆఫీసరుగారు చేసే ఇంటర్వ్యూ. ఆయన ఆఫీసులోని స్టెనో ఉద్యోగానికి ఇంటర్వ్యూ "మెరిట్ నాదరించే ఆఫీసరు కాబట్టి ఇంటర్వ్యూకొచ్చిన నలుగురిలో తనకే ఎక్కువ మెరిట్స్ వుండటం చేత తనకే ఆయన ఉద్యోగమియ్యొచ్చు. ఆ ఆలోచన ద్వారా కలిగిన ఆశతో ఆ ఇంటర్వ్యూ కొచ్చింది అపర్ణ. తను పడ్డ కష్టనిష్ఠూరాలకు, మంగళం పాడేసే రోజు, ఇదేకావచ్చు, అన్న ఆశతోను ఆత్రుతతోను వుంది కాబట్టే ఆ పిల్లకి చెమట పట్టేసింది.

ఇక ఆయన కెందుకు చెమట పట్టిందీ అంటే, ఆయన బ్రహ్మచారి. బ్రహ్మచారులందరూ ఎలా గుంటారో గాని, ఈయనకి మాత్రం ఆడవాళ్ళంటే అందులోను ఆడపిల్లలంటే చెప్పలేనంత భయం. పైగా ఆయనకు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ఎక్కువ. తను చేస్తున్న ప్రతీ పనిని ప్రపంచమంతా వెయ్యి కళ్ళతో చూసి విమర్శించడానికి సిద్ధంగా వుందని అతని భయం. ప్రక్కవాళ్ళంటే అతనికి విపరీత మైన భయం. అలాగని ప్రక్కవాళ్ళ కోసం. ఆయనేపనీ చేయడు. పైగా, ప్రక్కనున్న వాళ్ళు తనను కాకా పట్టేసి తన ద్వారా ఏమయినా పనులు చేయించుకుంటున్నారేమోనని, ఆయన అప్పుడప్పుడు అనుమానపడి పోతుంటారు కూడా. ఆ అనుమాన మొచ్చేసిన వెంటనే ఆయన ముందుగా, ప్రక్కవాళ్ళతో మాట్లాడటం మానేస్తారు. తను ఆ ప్రక్కవాళ్ళకి సాయం చేసానేమోనని, ఈ ప్రక్కవాళ్ళు అనుమానిస్తున్నారేమోనని ఆరాలు తీస్తారు. ఒక పది పదిహేను



మరో ఆడపిల్ల కథ

యస్. సీతాలక్ష్మీనాయుడు

రోజులు, రాత్రింబవళ్ళు జుత్తు పీక్కొని ఆ విషయం కోసమే, బుర్ర పాడుచేసుకుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే - ఆయన తనని తానే నమ్మడు.

ఇకపోతే ఆడవాళ్ళంటే కాదు, ఆడవాళ్ళకి సంబంధించిన అనేకానేక విషయాలన్నా, అతనికి ఎలర్జీ. ఆడవాళ్ళు వచ్చే పార్కులకిగాని పిక్‌నిక్‌లకుగాని ఆయన చచ్చినా హాజరుకాడు. ఇంట్లో ఆడవాళ్ళు లేరు (పెళ్ళిచేసుకోలేదు కనుక). ఆఫీసులోను ఆడవాళ్ళులేరు. (ఇంతవరకూ ఎవర్నీ అపాయింట్ చెయ్యలేదు గనుక) కాని ఇప్పుడో, ఒక ఆడమనిషి, అందులోనూ ఆడపిల్ల, తన ఆఫీసుకొచ్చేసేటట్లుండే, ఆఫీసులో ఆడవాళ్ళు మగవాళ్ళు కలిసి పనిచేస్తే ఎన్ని ఇబ్బందులొస్తాయి? ఎన్ని సమస్యలు తలెత్తుతాయి? పైగా, తన గురించి, పైవాళ్ళేమనుకొంటారు? 'ఇంత కాలానికి, ఆ బ్రహ్మచారికి ఆడగాలి అవసరమొచ్చిందే' అని వ్రేలెత్తి చూపితే? అయినా అస్తమానమూ ఒక ఆడపిల్లను ప్రక్కను పెట్టుకొని తను పనిచెయ్యగలడా?....నో! ఇంపోజిబుల్!

అసలు ఇంటర్వ్యూకొస్తున్న అభ్యర్థుల జాబితాలో ఆడపేరు చూడగానే ఆఫీసరుగారు అంతెత్తు ఎగిరి పడ్డారు. వెంటనే ఆ అమ్మాయి పేరును తప్పించేయమని .... ఎంప్లాయిమెంట్ ఆఫీసరుకు ఫోను చెయ్యాలనుకొన్నాడు. కాని, అలా చేస్తే ఆయన ఎక్కడ తను లంచం తీసుకొని మిగతా ముగ్గురు మగ కేండిడేట్స్‌లో ఎవరికయినా ఫేవర్ చెయ్యదలచుకొన్నట్లు, ఆ ఎంప్లాయిమెంట్ ఆఫీసరు అనుమానిస్తాడేమోనని, ఆ ప్రయత్నం మానేశారు. అయినా ఏదో పార్టీలో ఆ ఎంప్లాయిమెంట్ ఆఫీసరు కలవగా 'ఏమిటండీ అందరూ మగవాళ్ళు పనిచేస్తున్న మా ఆఫీసులో ఆడపిల్ల ఒకవేళ సెలక్టయితే పని చెయ్యగలదా' అని అడగనూ అడిగారు. దానికాయన ఆ అమ్మాయి క్వాలిఫికేషన్స్ గడగడా చెప్పేసి .... బి. ఏ. ఫస్ట్‌క్లాస్, టైప్, షార్ట్‌హేండ్‌లతో, లోయర్, హయ్యర్ పాసయ్యింది. ఆ అమ్మాయికి మీరు తప్పక ఉద్యోగమియ్యాలండి. షి ఈజ్ రియల్లీ మెరిటోరియస్ —'అనేశారు. అదిగో అప్పటినుంచి ఈ ఆఫీసరుగారికి చింత పట్టుకొంది. నిద్రాహా

రాలులేవు. ఈ ప్రమాదాన్నుంచి ఎలా గట్టెక్కాలో తెలియదు. ఇంటర్వ్యూకి సైముకి సెలవు పెట్టేద్దామని ప్రయత్నించారు. కాని హెడ్డాఫీసు నుంచి ఫోను .... ఈ ఇంటర్వ్యూ అయ్యాక సెలవు ఇస్తామని. ఇంకేం చేసేదిలేక ఆ వేళ నుంచి బితుకు బితుకుమంటూనే ఇంటర్వ్యూ రోజు కోసం ఎదురు చూస్తున్నారాయన. ఆ రోజు రానే వచ్చింది. ఆ పిల్లా రానే వచ్చింది.

మరంచేత ఆఫీసరుగారికి చెమట పట్టేసింది.

ప్రక్క చూపులు చూస్తూనే, ఒక చూపు ఆ పిల్లవైపు విసిరేశారు. బుద్ధిగా సర్టిఫికేట్స్‌ను గుండెలలో దాచుకొని నిల్చునుంది. మహా వుంటే ఇరవయిరెండు .... ఇరవయిమూడో మొత్తానికి పాతికలోపు వయస్సు.

మరోసారి ఆఫీసరుగారి గుండెలో....చిన్న బాంబు ప్రేలినట్లయ్యింది.

"నా సర్టిఫికేట్స్ సార్" అని, ఇంత లావు పాటి సర్టిఫికేట్స్‌ను అతని ముందుకు పెట్టింది అపర్ణ. కొండచిలువ ముడతలు ముడతలుగా పడుకొని వున్నట్లుంది, ఆ సర్టిఫికేట్స్‌ను చూస్తుంటే ఆఫీసరుగారికి.

భయంగానే సర్టిఫికేట్స్ అందుకొని ఆ పిల్లవైపు చూడకుండానే, "బి సీటెడ్" అనేసి సర్టిఫికేట్స్‌లోనికి తల దూర్చేశారు.

ఆ పిల్ల పొంగిపోయి "థేంక్యూసార్" అని తియ్యగా కాంప్లిమెంట్స్ అందించేసి, ఒద్దికగా ఆఫీసరుగారి ఎదురుగా వున్న కుర్చీలలో ఒక దాంట్లో కూర్చుండిపోయింది.

ఎందుకో తెలియదుగాని అపర్ణకి ఆ క్షణంలో తనకీ ఉద్యోగం వచ్చేస్తుంది అన్న గట్టి నమ్మకం వచ్చేసింది. ఒకసారి ఆఫీసర్ రూమ్‌ని పరీక్షించేసి ఆ వెనుక ఆఫీసరుగారివైపు చూసింది. సర్టిఫికేట్స్‌ను నిశితంగా పరీక్షించేస్తున్నారాయన. 'ఇక నేం ...ఉద్యోగం ఖాయము' అనుకొంది ఎందుకో మరి.

చాలా సంతోషంగా వుందా పిల్లకు.

సంతోషంగా వున్న సమయాలలో .... గతంలో ఏడ్చిన సంఘటనలు గుర్తొస్తాయి సాధారణంగా. అలాగే, బాధపడుతున్న సమయాలలో గతంలో ఆనందపడ్డ సమయాలు గుర్తొస్తాయి.

ఇప్పుడు అపర్ణకి గతమంతా గుర్తుకొచ్చింది. (కారణమేమంటే ఆమెకి గతమంతా విషాదమే మరి)

బాగా బ్రతికి....చితికిపోయి, రిటైరైన హెడ్మాస్టర్ అనంతరావుగారి మొదటి భార్య కూతురు అపర్ణ. అపర్ణకింకా పదేళ్లు నిండకముందే వాళ్లమ్మకి నూరేళ్ళు నిండిపోయాయి. చిన్నపిల్ల సంరక్షణార్థమని, బంధువులు బలవంత పెడుతున్నారని.... మనసుకు నచ్చ చెప్పుకొని మరో భార్యను పెళ్లాడేశారు అనంతరావుగారు. ఆ తరువాత ఇంచుమించుగా మొదటి భార్యను మరిచిపోయినట్లే ఆయన. కాని అపర్ణ మాత్రం సవతి తల్లి ఏదో సాకుతో గొడ్డును బాదినట్లు బాదినప్పుడల్లా ఇంటి ముందరి జామచెట్టు క్రింద కూలబడి కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ తల్లిని తలచుకొనేది ప్రతీ రోజూ.

అనంతరావుగారు మరో ఆరుగురు పిల్లలకి తండ్రయ్యారు. అందులో నలుగురు ఆడపిల్లలు. ఆ సరికి తాతలనాటి నుంచి వస్తున్న ఆరెకరాల భూమి హరించుకుపోయింది. పైగా ఉద్యోగం నుంచి రిటైరయిపోయారు కూడా. అప్పటికి అపర్ణ బి. ఎ. ఫస్ట్ క్లాసులో పాసయ్యింది. సవతితల్లి తిట్లు, దీవనలను భరిస్తూనే టైప్ షార్ట్‌హాండ్ పరీక్షలు కూడా పాసయ్యింది.

ఆ వెనుక ఎన్నో ఇంటర్వ్యూలకి హాజరయ్యేది. తిరిగి చేతులూపుకుంటూ వచ్చేసేది. అలా వచ్చేసినప్పుడల్లా....

జబ్బుతో మంచానపడ్డ తండ్రి గొణుగుతూ తిట్టేవాడు. నిక్షేపంలా వున్న సవతితల్లి మాత్రం ఆ వాడవాడంతా వినిపించేటట్లు తిట్టేది. ఆ క్షణాన్నే పరుగెత్తుకెళ్ళి, ఏ నూతితోనోపడి చావాలనుకొనేది అపర్ణ చాలామంది నిరుద్యోగుల్లాగానే. కాని చాలా మందిలాగానే ఆమె చావలేదు. ఏదో ఆశ....ఇన్ని మెరిట్సున్న తనకి .... ఏదో ఒకనాడు ఉద్యోగం రాకపోతుందా? అప్పుడు ఈ నరకాన్నుంచి తనకి విముక్తి రాకపోతుందా అని.

అదిగో ఆ ఆశ ఇప్పుడు నెరవేరేటట్లుంది. సిన్సియారిటీకి మారు పేరయిన ఆఫీసరుగారు జరిపే ఇంటర్వ్యూ. మెరిట్‌ని ఆదరించే ఆఫీసరు తనకు ఉద్యోగం ఇవ్వకపోతాడా? తప్పక ఇస్తాడు. ఆ ఆశతోనే ఈ ఇంటర్వ్యూకొచ్చింది అపర్ణ.

గతంలో మునిగిపోయిన అపర్ణ తన చేతి మీద ఏదో ప్రాకుతున్నట్లనిపించగా ఉలిక్కిపడి ప్రస్తుతానికొచ్చి చేతివైపు చూసుకుంది.

తల గిర్రున తిరిగినంత పనయ్యింది.

మరోసారి చూసింది. మరోసారి చూసింది. అది కల కాదు....నిజమే.

జామి కొమ్మమీద గొంగళి పురుగులా....ఆమె చేతిమీద ఆఫీసరుగారి చెయ్యి. నిజమే....స్ట్రిక్ట్ సిన్సియర్ నీజాయితీపరుడని పేర్గాంచిన ఆఫీసరుగారి చెయ్యి. అతని చెయ్యి వణుకుతూంది.

విసురుగా చేతిని వెనక్కు లాక్కొని నిలబడింది. అతను దొంగచూపులు చూస్తున్నాడు.

అతని చేతిలోని సర్టిఫికేట్స్‌ను విసురుగా లాక్కొని, అతనివైపు పరమ అసహ్యంగా చూసి, "యూ బ్రూట్" అని ఛీత్కరించేసి ఆ గది నుంచి బయిటకొచ్చేసింది అపర్ణ....అపరకాళిలా.

*

"ఏమే ఏమయ్యిందే ఉద్యోగం?"

ఇంటి గుమ్మం ఎక్కకముందే నిలదీసి అడిగింది అపర్ణ సవతితల్లి.

సమాధానం చెప్పకుండానే తల వాల్చేసి....

ద్రౌపది మళ్ళీ పుట్టింది!

ఈ మధ్య జర్మనీకి చెందిన 'బిల్డ్ జైటంగ్' అనే పత్రిక ఒక విచిత్రమైన ఉదంతాన్ని వెల్లడిచేసింది.

జర్మనీలో ఓ భీమా సంస్థలో ఐదుగురు వ్యక్తులు ఉన్నత పదవి నిర్వహిస్తున్నారు. వారు ఒకరికి తెలియకుండా ఒకరు తమ కంపెనీ కార్యదర్శినితో పరిచయం పెంచుకున్నారు. ఏటేటా జరిగే కంపెనీ కాన్ఫరెన్స్‌లకి అంతా ఒక చోట గుమిగూడారు. అప్పుడే వారు మళ్ళీ ఒకరికి తెలియకుండా ఒకరు ఆమెతో కలిసి తిరిగారు. సరిగ్గా తొమ్మిది నెలలు తిరిగేసరికి ఆ సెక్రటరీ కాస్తా పండంటి పిల్లవాడిని కన్నది. అంతటితో వూరుకుండా....ఐదుగురికీ తెలియబర్చింది. ఐదుగురూ ఆమెని చూడడానికి వచ్చారు. ఒకరినొకరు చూసి మొదట తెల్లమొహాలువేశారు. ఆ తరువాత గొడవ పడకుండా పెద్ద మనుషుల్లా రాజీపడి ఒక్కొక్కరూ ఆ పిల్లవాడి పెంపకానికి నెలకి నూట అరవై రూపాయలు యిచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. మన 'ద్రౌపది' మాత్రం హాయిగా నవ్వేసి ఐదుగురు భర్తల్ని – ఒక కొడుకుని చూసుకుని మురిసిపోయింది తనంత అదృష్టవంతురాలు లేనందుకు.

ఐదు × నూటఅరవై ఎంత?

ఇంటిలోనికొచ్చింది అపర్ణ.

"ఏంచే ఏంటాతల బిరుసు. అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పకుండా ఏంటా దూకుడు. ఇంతకీ ఏమయ్యిందే ఈ ఉద్యోగం కూడా...."

ఆవిడ మాటలు పూర్తి కానివ్వకుండా అడ్డుపడి తను అడిగాడు అనంతరావు ఆశగా 'ఏమ్మా! ఏమయ్యింది? ఈ ఉద్యోగం ఖాయమేనా?'

తండ్రి అలా అడుగుతుంటే ఇంక నిగ్రహించు కోలేక పోయిందా పిల్ల. తను తలచుకొన్నది జరిగినదీ గుర్తు కొచ్చింది. అందులోనూ తనే ఇంటర్వ్యూలోనూ ఎదుర్కొని అవమానం ఇప్పుడు ఎదుర్కొన్నానే అన్నది గుర్తు కొచ్చింది.

ఇంకా ఆవేశాన్ని ఆపేదనని ఆపుకోలేక చేతి నున్న సర్టిఫికేట్స్‌ని దూరంగా విసిరేసి రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని ఏడుస్తూ కూలబడి పోయింది అపర్ణ.

"ఏంచే! ఎవరో చచ్చినట్లు ఏంటా ఏడుపు దొంగ ముండా! అయినా నీ ఏడుపుగొట్టు ముఖం చూసి నీ కెవడిస్తాడే ఉద్యోగం? ఎంతమంచి ఆఫీసరయితే మాత్రం నీ ముఖాన్న ఉద్యోగం రాత లేకపోతే నీకెలా గొస్తుందే ఉద్యోగం? ఎందుకొచ్చిన గొడవ తల్లీ! హాయిగా నాలుగిళ్ళలో అంట్లు తోమడానికయినా కుదురవే! నీ కడుపుకైనా తిండి దొరుకుతుంది...."

"పిన్నీ.."

"ఎందుకే బోడి పౌరుషం? అంత పౌరుష మున్నదానివయితే ఉద్యోగం రాలేదని తెలిసినాక ఏ నుయ్యో గొయ్యో చూసుకోక ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి కొస్తావే."

"అదెందుకు చస్తుందే....మనలని చంపి గాని అది చావదు." అని ఇంకా తిట్టబోయి దగ్గరెత అడ్డురాగా ఆగిపోయారు అనంతరావుగారు.

"మీరు చేసిందే ఇది. ఆడదానికి చదు వెందుకండీ అని నేను నెత్తినోరు కొట్టుకొని చెప్పినా విన్నారుకాదు. లేనిపోని గొప్పలకు పోయి వున్నదంతా గుల్ల చేసుకొని దీన్ని చదివించారు. ఇది ఉద్ధరించేస్తుందని గూళ్ళెగరేసారు. ఇప్పుడు చూడండి! అమ్మా! తల్లీ! ఇంక నిన్ను ఇంటిలో పెట్టి పోషించడానికి మాకేమీ మడులు మాణిక్యాలు మూలగటము లేదు. ఇక నీదారి నువ్వు చూసుకో తల్లీ...."

ఇక వినలేక లేచి నిల్చుంది అపర్ణ. ఇలాంటి

వైద్య విశేషాలు

మన దేశంలో 'మలేరియా' జ్వర పీడితులు రాను రాను అధికమైపోతూ వుండడంతో, వైద్య శాస్త్రజ్ఞులు ఈ అంటువ్యాధిని అరికట్టే మార్గాలు సులభతరం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికబుల్ డిసీజెస్' (క్రొత్త ఢిల్లీ)కు చెందిన డా॥ ఎ. ఎస్. రాయ్‌చౌదరి, డాక్టర్ డి. ఎస్. చౌదరి – ఇటీవలే ఈ వ్యాధిని నిరోధించడానికి ఒక 'వాక్సిన్'ను తయారుచేసే ప్రయత్నంలో విజయం సాధించారు. మలేరియాను వ్యాపింపజేసే 'ప్లాస్ మోడియం మలేరియా' క్రిములపై పరిశోధనలు జరిపి, వీటి నుండి 'వాక్సిన్'ను తయారు చేయవచ్చుని, ఆ 'వాక్సిన్' వల్ల, శరీరంపై మలేరియా క్రిముల ప్రభావం ఏ మాత్రమూ ఉండదని, అందువల్ల మలేరియా విస్తృతమయ్యే ప్రమాదమూ వుండదని ఈ డాక్టర్లు తెలియజేశారు.

ఇది ఇలా ఉండగా, లక్నోలోని 'సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'కు చెందిన వైద్య శాస్త్రజ్ఞులు-చిట్టెలుకలపై ప్రయోగాలుచేసి మలేరియా నిరోధానికి ఉపవాసమే ఒక మందుగా పని చేస్తుందన్న విషయాన్ని కనుగొన్నారు. ఉపవాసం చేయడంవల్ల శరీరంలో ఏర్పడే రసాయనిక ప్రక్రియ కారణంగా మలేరియా క్రిములు ఎర్రకణాలలోకి ప్రవేశించడానికి అవకాశం ఉండదని, అందువల్ల మలేరియా తగ్గుముఖం పడుతుందనీ ప్రకటించారు. చిట్టెలుకలకు నయమైనట్లే, ఉపవాసం చేస్తే మనుష్యులు కూడా మలేరియా బారి నుంచి తప్పించుకోవచ్చునట!

*

మద్యపానం వల్ల గుండెపోటు వస్తుందని చాలా మంది అనుకుంటూ వుంటారు. కానీ, మద్య పానానికి హృద్రోగాలకు సంబంధం లేదని — ఈ మధ్య ఢిల్లీలో జరిగిన తొమ్మిదవ 'ఇంటర్నేషనల్ హార్ట్ కాంగ్రెస్'లో ఆ కమిటీ అధ్యక్షులు డా॥ ఎమ్. తాజుద్దీన్ వెల్లడి చేశారు. ఆ సమావేశంలో గుండె, గుండెకు సంబంధించిన రోగాలపై చర్చ జరిగింది. క్రమ పద్ధతిలో, మంచి ఆహారం తీసు కోకపోవడం, జీవితంలో ఎదుర్కొన వలసి వచ్చే కష్టనష్టాలు, ఒడిదుడుకులు మొదలైన కారణాలవల్ల హృద్రోగాలు కలుగుతాయని, మద్యపానానికి గుండె జబ్బులకూ సంబంధంలేదని – ఆ సమావేశంలో డా॥ ఎమ్. తాజుద్దీన్ వివరించారు.

*

చూపు సరిగ్గా లేక, దూరదృష్టి, హ్రస్వ దృష్టి వంటి కంటి సమస్యలతో బాధపడుతూ, రకరకాల కళ్లద్దాలు ఉపయోగించి, విసుగుచెందిన వారికి ఓ ఆశాజనకమైనవార్త. ప్రత్యేకంగా తయారు చేయబడ్డ కొన్ని కాంటాక్టు లెన్సులను ఉపయోగిస్తూ, కంటిలోని కార్నియా (కంటి గ్రుడ్డు ముందువైపున ఉండే గ్లాసు ప్లేటువంటి భాగం)ను సరిచేయవచ్చని, ఆ విధంగా కంటి చూపు సరిగ్గా లేక బాధపడుతున్నవారిని పూర్తిగా బాగు చేయ వచ్చని – అమెరికాలోని 'నేషనల్ ఐ రీసెర్చ్ ఫౌండేషన్'వారు ఇటీవల తెలియజేశారు. మామూలుగా వాడే కళ్లద్దాలు, కాంటాక్టు లెన్సులు తాత్కాలికంగా ఉపయోగపడతాయేకాని అవి కంటి సమస్యలను పూర్తిగా పరిష్కరించలేవు. ఇప్పుడు రూపొందించబడిన కాంటాక్టు లెన్సులను వ్యాధి గ్రస్థులు-రెండు సంవత్సరాలపాటు ఉపయోగించ వలసి వుంటుంది. కంటి వైద్యులు ఈ కాంటాక్టు లెన్సులను-అప్పుడప్పుడు మార్చుతూ, ఏ లెన్సుల వల్ల దృష్టి సరిగ్గా వుంటుందో పరిశీలించి, రెండవ సంవత్సరాంతంలో సరైన కాంటాక్టు లెన్సులను నిర్ధారణచేసి, రోగికి అమర్చుతారు. ఈ వైద్య విధానం చాలా ఖరీదైనదని, ఐతే, ఈ ఖర్చును తగ్గించే మార్గాలను కూడా వైద్య శాస్త్రజ్ఞులు అన్వేషిస్తున్నారని తెలుస్తున్నది.

*

నపుంసకత్వాన్ని శస్త్రచికిత్స ద్వారా నివారించ వచ్చునని డాక్టర్ శక్తిదాన్ (కాలిఫోర్నియా విశ్వ విద్యాలయం-యూరోలజీ శాఖ) ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారి పత్రికలో-ప్రచురించిన తమ నివేదికలో తెలియజేశారు! ఈ అంశంపై వివిధ పరిశోధనా కేంద్రాలలో రెండు దశాబ్దాలుగా-వైద్య పరిశోధనలు జరుగుతూ వున్నాయని, శస్త్ర చికిత్స ద్వారా పుంసత్వాన్ని కృత్రిమ పద్ధతిలో కల్పించినప్పటికీ, ఫలితాలు ప్రయోజనదాయకంగా వున్నాయని, ఆయన ఆ నివేదికలో వివరించారు.

సన్మానాలకు తరచు అలవాటుపడిపోయినా ఏంటో ఈ రోజు మరీ తల తీసేసినట్లనిపించింది ఆమెకు. పైగా కోటి ఆశలతో వెళ్లిందేమో-ఒక్కసారే ఆకాశం మీద నుంచి అగాధంలోనికి పడిపోయినట్లుందామె. అందుకే మరీ కష్టంగా వుంది. ఇక బ్రతుకెందుకు? చస్తాను-అన్న నిర్ణయానికొచ్చేసిందామె. గొంతు చించుకొని నోటికొచ్చినట్లు తిడుతూంది ఆండాళమ్మ. ఇరుగు పొరుగువారు గుమ్మం చుట్టూ చేరడంతో ఆమె శ్రుతి పెంచేసింది. అనంతరావుగారు కూడా దగ్గుతూనే తిడుతున్నారు. తిడుతూనే దగ్గుతున్నారు.

ఇక వినలేక, భరించలేక, అక్కడ నిల్చోలేక, బ్రతకడాని కిష్టంలేక, వీధిలో కొచ్చేసింది అపర్ణ. ఆమె వెనుకే ఆ ఇంటి తలుపులు భళ్ళున మూసుకొన్నాయి.

*

మధ్యాహ్నపుపూట ఆఫీసుకు శెలవు పెట్టేసి తన గదికొచ్చేశారు ఆఫీసరుగారు. బట్టలు మార్చుకొని ఫేన్ వేసుకొని పడుకొన్నారు. కళ్ళు మూసుకున్నారు. కాని నిద్ర రావటం లేదు. ఆందోళన తగ్గటంలేదు. బాత్‌రూమ్ కెళ్ళి శుభ్రంగా ముఖం కడుక్కునొచ్చేశారు. ఫేన్ స్పీడ్ పెంచేశారు. పడుకొన్నారు. కానేం లాభం లేదు. ఆందోళన తగ్గలేదు. ఆలోచనలు తెగిపోలేదు. మాటిమాటికి "యూ బ్రూట్" అని తననో క్రూరమృగాన్ని చూసినట్లు చూసిన ఆ అమ్మాయి చూపులే గుర్తొస్తున్నాయి. గుండెల్లో నుంచి వణుకు పుట్టుకొస్తుంది. తను చేసిన ఈ పాపానికి దేవుడు తనని శూలానికి గుచ్చి మరుగుతున్న నూనెలో పడేసి వేయించేస్తున్నట్లు ఊహించుకొని భయపడి పోతున్నారాయన.

ఇక పడుకోలేక గదిలో అటూ ఇటూ పచార్లు చెయ్యటం మొదలెట్టారు.

"అంతా తను అనుకున్నట్లే జరిగింది. కాని ఎందుకీ అశాంతి, అలజడి, భయము, వణుకు" అదే అర్థం కావటం లేదాయనకు.

ఇంతకు ఆయన ఏమనుకున్నారంటే....

అపర్ణ సర్టిఫికేట్స్ చూశాక ఇంటర్వ్యూకి వచ్చిన అందరిలోనూ ఏకోణం నుంచి చూసినా అపర్ణకే మెరిట్ వుంది. అన్న విషయం ఆయనకు తెలిసిపోయింది. ఏ విధంగా చూసినా ఆ ఉద్యోగానికి అర్హురాలు అపర్ణేనని అతని అంతరాత్మ బల్లగుద్ది చెబుతోంది. కాని ఈ ఉద్యోగాన్ని ఆడపిల్ల కివ్వటమా? అందులోను అందమైన ఆడపిల్ల. నిండా పాతికేళ్ళన్నా నిండని పిల్ల. పైగా అస్తమానమూ తనతో ఉండాల్సొస్తుంది. ఇద్దరూ ఒకే గదిలో సుమారు ఆరేడు గంటలు పన్చేయాలి. కొన్నిసార్లు ఆ పిల్ల తన ఇంటికి రావల్సి వస్తుంది కూడా! హే భగవాన్! ఇంకేముంది. తన గురించి నలుగురు ఏమనుకుంటారు? తనమీదున్న గుడ్ ఇంప్రెషన్ ఏమవుతుంది? నలుగురు తనను తలెత్తి చూసి నానా రకాలుగా వ్యాఖ్యానిస్తుంటే తను భరించగలడా! భరించి బ్రతకగలడా! తన క్రింది ఉద్యోగులు తనకు తాటాకులు కట్టేసి వాయించి పారెయ్యరూ! అంతెందుకు? పామును మెడకు చుట్టుకొని నాట్యం చేసినట్లు ఈ ఆడపిల్లను ప్రక్కన పెట్టుకొని తను పని చెయ్యగలడా! నో! ఇంపోజిబుల్ ఎనీ హౌ! ఈ పిల్లకు ఉద్యోగం ఇయ్యకూడదు. ఎలా? మెరిట్‌ని ఇగ్నోర్ చేసేస్తే స్ట్రిక్ట్, సిన్సియర్ అని పేర్గాంచిన తన పరువు బజారుపాలవుతుందే. ఏ కారణం చూపించి ఈ పిల్లకి ఉద్యోగం ఇయ్యకపోవడం?

ఆ వెనుక తల పీక్కున్నారు గాని ఆయనకు ఆ పిల్లకి ఉద్యోగం ఇవ్వకుండా వుండే కారణం దొరకలేదు.

ఇక చేసేది లేక నిస్సహాయంగా ఆ పిల్ల వైపు చూశారు. ఆ పిల్ల ఈ లోకంలోనే వున్నట్లులేదు. ఏదో ఆలోచనలో వుంది. ఆ పిల్లని అలా చూశాక ఆఫీసరుగారికో మంచి ఆలోచన వచ్చింది. తనేదయినా చెడ్డపని చేసి (అదీ రూల్స్‌కి వ్యతిరేకంగా కాకుండా) ఆ పిల్లకి తన మీద బేడ్ ఇంప్రెషన్ - కలుగజేస్తే? ఆ కోపంతో ఆ పిల్ల ఈ ఉద్యోగం వద్దు - అని వెళ్ళిపోతే - వెరీగుడ్! అదే మంచి ఐడియా అన్న నిర్ణయానికొచ్చి ఆ గదిలో జరిగింది—మరో మనిషి చూడటానికవకాశంలేదు గనక, (కారణం ఆ గదిలో వాళ్ళిద్దరూ తప్ప మరెవరూ లేరు) ఒకవేళ ఆ పిల్ల తిట్టినా మరో మనిషికి వినబడదు గనక (ఆ గది సౌండ్ ప్రూఫ్) అలా చేదాం అని నిర్ధారణ చేసుకొని గుండె దిటవు చేసుకొని దేవుడికి క్షమాపణ చెప్పుకొని ఆ పిల్ల చేయి మీద చెయ్యేశారు ఆఫీసరుగారు.

అతనను కొన్నట్లే ఆ పిల్ల సివంగిలా లేచి, లక్ష తిట్లకు సరిసమానమైన ఒక పెద్ద తిట్టు తిట్టి నీబోడి ఉద్యోగమెవడిక్కావాలనేసి వెళ్ళిపోయింది. బాగానే వుంది.

కాని ఇదేమిటి ఆ పిల్ల అలా వెళ్ళిపోయిన దగ్గర్నుంచి తన అంతరాత్మ నానా గొడవ చేసేస్తోంది. నానాతిట్లు తిట్టేస్తోంది. తనకన్నా.... డబ్బు తీసుకొని ఉద్యోగాలిచ్చే వాళ్ళే నయమని.... వాళ్లకి డబ్బు కక్కుర్తేగాని తనలాంటి నీచపు బుద్ధి వుండదని వాళ్లకన్నా తను సంఘానికి ఘోర ప్రమాదకారని, తను...ప్రక్కవాళ్ళ మెప్పు కోసమే నీతి, నిజాయితీ, నటిస్తున్నానని, తనేదయినా అడవిలో వుండుంటే (మనుష్యులు లేని చోట) తను క్రూర మృగం కన్నా అన్యాయంగా ప్రవర్తించుండే వాడని....ఇలా ఇష్టమొచ్చినట్లు తిట్టేసి, నిలదీసి భయపెట్టేస్తోంది అంతరాత్మ.

ఆఫీసుకు సెలవు పెట్టేసి ఇంటికొచ్చేసినా భయం, వణుకు, అలజడి, ఆందోళన తగ్గలేదు.

పచార్లు ఆపేసి, బెడ్ మీద వాలిపోయి, అశాంతిగా అటూ ఇటూ దొర్లసాగారు ఆఫీసరుగారు.

ఇంతలో ప్యూన్‌లోనికొచ్చి, "సార్! మీ గురించి ఎవరో అమ్మాయి వచ్చారు. పేరు అపర్ణట. ముందు గదిలో కూర్చోమని చెప్పాను. [illegible] చెప్పమంటారా? వెళ్లిపొమ్మని చెప్పమంటారా?"

క్రింద బాంబు ప్రేలినట్లు త్రుళ్లిపడి లేచారు ఆఫీసరుగారు.

అపర్ణ ఆ పిల్లే! ఇంటికెందుకొచ్చింది. అక్కడ పూర్తిగా తిట్టలేదని తిట్టడానికొచ్చిందా! పోనీ తిట్టనీ. అలాగయినా తనకు మనశ్శాంతి దొరుకుతుందేమో! ఇది మంచిదే. తను క్షమాపణ చెప్పుకోవచ్చు.

"సరే వుండమను....నేనిప్పుడే వస్తాను" అని చెప్పి ప్యూనును పంపించేశాడు.

ఆ వెనుక భయపడుతూనే ముందు గదిలోనికి వెళ్ళాడు. అతన్ని చూడగానే అపర్ణ లేచి నిల్చుంది.

కొన్ని క్షణాలపాటు భయంకర నిశ్శబ్దం. ఆ వెనుక....అపర్ణ రెండడుగులేసి ఆఫీసరు దగ్గర కొచ్చి, "సారీ! సార్! మీరూహించినట్లే.... నాలాంటి నిరుద్యోగులకు మానం కన్నా, ప్రాణం కన్నా ఉద్యోగమే ముఖ్యం. మీరేం కోరితే అది యిచ్చేందుకు సిద్ధంగా వున్నాను. నాకా ఉద్యోగం ఇప్పించండి" అనేసి తల వాల్చుకొని నిలబడిపోయింది.

ఆఫీసరుగారు ధామ్మని క్రింద పడిపోయారు! □